క్లుప్తంగా

చిన్నారి వైద్యానికి రూ. 40 వేల ఆర్థిక సాయం



ఆర్థికసాయం చేస్తున్న దాతలు

మహారాణిపేట : అనారోగ్యంతో బాధ పడుతున్న ఆటో డ్రైవర్ లావేటి గోపి, అమరావతి దంపతుల 28 రోజుల నవజాత శిశువు వైద్యానికి శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, కెనరా బ్యాంక్ ఉద్యోగులు బాసటగా నిలిచారు. రూ. 40 వేలు ఆర్థిక సాయం చేసి చిన్నారి ఓపెన్‌హార్ట్ సర్జరీకి తమ వంతు సాయమందించారు. చిన్నారి తల్లిదండ్రులు భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్‌కు తమ సమస్య వివరించగా, ఆయన కెనరా బ్యాంక్ ఉద్యోగులకు విషయం వివరించారు. దీంతో దేవర బాలసుబ్రహ్మణ్యం స్వామి, వినోద్, వైశాలి, రాజేష్, ప్రసన్న, శ్రీనివాసరావు, ఎస్.చాతుర్య, సంధ్య, కుమార్ రాజు, జి.శ్రీనివాస్, బుర్ర కాశీనాథ్, కృష్ణకుమార్, ఎ.శ్రీరామ్మూర్తి సాయమందించారు. మరింత సాయం చేసేందుకు సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గేదెల శ్రీహరి, డాక్టర్ వై.లక్ష్మణరావు, ఎం.ఛాయాదేవి పాల్గొన్నారు.

పక్షులకు అందుబాటులో తాగునీరు



ఎకో వైజాగ్ ప్లకార్డులు, మట్టి ప్రమిదలతో విశాఖ మరియా మేక్స్ సంస్థ మహిళలు

ఆరిలోవ: వేసవికి విలవిల్లాడుతున్న పక్షులు, పశువులకు తాగునీటిని అందించడానికి విశాఖ మరియా మేక్స్, గ్రీన్ క్లైమేట్ బృందం ఆధ్వర్యంలో బుధవారం ఆరిలోవలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. చెట్లు, మొక్కల నీడలో వెడల్పయిన మట్టి పాత్రలు ఏర్పాటు చేసి వాటిలో నీరు పోశారు. ఆ నీటిని పక్షులు, పశువులు తాగడానికి వీలుగా ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏకో వైజాగ్ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా విశాఖ మరియా మేక్స్ సిస్టర్ సెల్వీ మాట్లాడుతూ తీవ్ర ఎండలు ఉన్న నేపథ్యంలో పక్షులు, పశువులకు దాహం తీర్చడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంస్థల సభ్యులు రాజేశ్వరి, డి.వి.లక్ష్మి, సీహెచ్.అక్కమ్మ, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పోరాటం స్ఫూర్తిదాయకం



దీక్షా శిబిరం వద్ద ఐక్యంగా నినాదాలు చేస్తున్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకమని విశాఖ ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఇంతటి సుదీర్ఘ పోరాటం చేస్తున్న ఘనత 'ఉక్కు' కార్మికులకే చెందుతుందన్నారు. కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో 1161వ రోజు, బుధవారం సంస్థలోని పలు విభాగాల కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతోందన్నారు. విశాఖ ఉక్కు దీక్షను స్ఫూర్తిగా తీసుకుని దేశవ్యాప్తంగా కార్మికవర్గం ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ప్లాంట్‌లో ఉన్న విభాగాలను పునఃప్రారంభించి ఉత్పత్తిని పెంచాలన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

కనుల విందుగా.. మనసు నిండుగా

- సీతారాముల కల్యాణం
- ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు
- పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



మెయిన్‌రోడ్డు కోదండరామస్వామి దేవస్థానంలో సీతారాముల కల్యాణ దృశ్యం



మెయిన్‌రోడ్డు ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో కల్యాణం తిలకిస్తున్న భక్తులు



29వ వార్డులో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న చందక అప్పలరాజు దంపతులు



38వ వార్డు ఘోషాస్పత్రి కోదండ రామస్వామి ఆలయంలో అన్నప్రసాదం వడ్డిస్తున్న వాసుపల్లి గణేష్‌కుమార్



రాంరాం మందిరంలో విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన సీతారామ లక్ష్మణులు



సీతారాముల కల్యాణంలో పాల్గొన్న డీసీపీ (క్రైం) వెంకటరత్నం దంపతులు



బంగారుమెట్టలో సీతమ్మ వారి సారెతో భక్తులు

అల్లిపురం : రాములోరి పెళ్లికి ఊరంతా పెద్దలే అన్నట్లు చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ రాముల వారి సేవలో మునిగి తేలియాడారు. శ్రీ సీతారాముల కల్యాణం కనులారా చూసి తరించారు.

బంగారుమెట్టలో..
బంగారుమెట్ట శ్రీ రామ ఆంధ్ర యువజన సమాజం ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బంగారుమెట్ట, వెంకటేశ్వరమెట్ట, అస్సాంగార్డెన్స్ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయని సమాజం అధ్యక్షుడు భీశెట్టి హనుమంతరావు తెలిపారు.

కోదండరామస్వామి దేవస్థానంలో..
మెయిన్‌రోడ్డు కోదండ రామస్వామి దేవస్థానంలో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు.

కుమ్మర వీధి శ్రీరామాలయంలో..
కుమ్మర వీధి శ్రీ రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. కుమ్మర వీధి, అమ్మవారివీధి, మెయిన్‌రోడ్డు, మార్కెట్ రోడ్డు ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చారు.

రైల్వే క్వార్టర్స్ రామాలయంలో..
వైర్లెస్ కాలనీ కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా చేపట్టారు.

అభయాంజనేయస్వామి దేవాలయంలో..
వెంకటేశ్వరమెట్ట అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగ నిర్వహించారు. అచ్చియ్యమ్మపేట అభయాంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు.

రాంరాం మందిరంలో..
గోవింద్‌రోడ్డులోని రాంరాం మందిరంలో సీతారాముల కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

అచ్చియ్యమ్మపేటలో..
అభయ హస్తాంజనేయ స్వామి వారి దేవాలయం ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు.

సీతమ్మవారికి సారె..
బంగారుమెట్ట శ్రీ రామ ఆంధ్ర యువజన సమాజం ఆధ్వర్యంలో జరిగిన శ్రీ రామనవమి ఉత్సవాల సందర్భంగా వెంకటేశ్వరమెట్ట శ్రీ వెంకట గౌరీ శంకర గ్రంథాలయం, గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో సీతమ్మవారికి సారె అందజేశారు. మేళతాళాల మధ్య సీతమ్మకు పసుపు, కుంకుమ, పట్టు వస్త్రాలు, కొబ్బరిబొండాలు, అరటి పండ్ల గెల, రకరకాల స్వీట్లు అమ్మవారి చెంతకు తీసుకెళ్లారు.

వైభవంగా సీతారాముల కల్యాణం..
దాబాగార్డెన్స్: జీవీఎంసీ 29వ వార్డు దిబ్బలపాలెంలో వెలసిన శ్రీసీతారాముల కల్యాణం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రముఖ సంఘ సేవకుడు చందక అప్పలరాజు దంపతులతో పాటు పలువురు దంపతులు కల్యాణంలో పాల్గొన్నారు. స్వామికి పూజలు చేసి పండ్లు సమర్పించారు. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీసీతారామ సేవా కమిటీ సభ్యులు మొల్లి రమణ, పసగాడ రామలింగేశ్వరరావు, పి.శ్రీనివాస్, సోర్నపూడి సంజీవరావు, చందక ప్రభాకర్‌రావు, చిటికిరెడ్డి పవన్‌కుమార్, డాక్యుమెంట్ రైటర్ లక్ష్మణ్, పాల లక్ష్మణ్‌కుమార్, ఉరుకుటి గిరీష్, శ్రీనివాసరాజు, దిబ్బలపాలెం యూత్ సభ్యులు, అర్చకుడు శివ శంకర్, భక్తులు పాల్గొన్నారు.

పెయిందొరపేట రామాలయంలో..
పెయిందొరపేట దూరం వారి వీధిలో గల రామాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం నిర్వహించిన ఊరేగింపులో సేవ గరిడి, వానర సైన్యం వేషాలు, రామ భజన కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు చింతపల్లి శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో..
నియోజకవర్గంలోని ప్రకాశరావుపేట రామాలయంలో రామ భక్తులు పెద్ద ఎత్తున జైశ్రీరామ్ అంటూ జెండాలు చేతపట్టి నగరంలో తిరిగారు. రామజోగిపేట శ్రీరామలింగేశ్వరాలయం, పోలీస్ బ్యారెక్స్‌లో గల ఉమా రామలింగేశ్వరాలయం, ప్రభుత్వ ఘోషాస్పత్రి వద్ద పురాతన సీతారామచంద్రస్వామి ఆలయం, చెంగల్రావుపేట రామాలయం, రెల్లివీధి రామాలయం, కోటవీధి రామాలయం, గొల్లలపాలెం ఉమా రామలింగేశ్వరాలయం, పాత నగరంలో గల పలు రామాలయాల్లో శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలు రామాలయాల్లో వైఎస్సార్‌సీపీ దక్షిణ నియోజకవర్గ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు.

35వ వార్డు రామకృష్ణానగర్‌లో..
జగదాంబ : జీవీఎంసీ 35వ వార్డు రామకృష్ణానగర్‌లో గల శ్రీ సీతారామాలయంలో జరిగిన కల్యాణ వేడుకల్లో వాసుపల్లి పాల్గొన్నారు. అయోధ్యలో బాల రాముడి ప్రతిష్ట తర్వాత తొలి శ్రీరామనవమి వేడుకలు ఇవే కావడం విశేషమన్నారు. 35 వార్డు ఇన్‌చార్జి అలపన కనకరెడ్డి, 39 వార్డు ఇన్‌చార్జి కొల్లి సింహాచలం, భక్తులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో..
మహారాణిపేట : మెయిన్‌రోడ్డులో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న వారికి లడ్డు, పులిహోర ప్రసాదం, తలంబ్రాలు కల్యాణం అనంతరం పంపిణీ చేసినట్లు దేవస్థానం ఈవో అల్లు జగన్నాథరావు తెలిపారు.

భారీ అన్నదానం..
కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం పరిధి కోదండ రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైఎస్సార్‌సీపీ క్లస్టర్ ఇన్‌చార్జి కోడిగుడ్ల శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొని శ్రీరామునికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ పూర్ణిమ, శ్రీధర్ ప్రారంభించారు. సుమారు 3 వేల మందికి అన్నదానం చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

పోలీస్ బ్యారెక్స్ రామాలయంలో..
విశాఖ సిటీ : పోలీస్ బ్యారెక్స్ వద్ద ఉన్న రామాలయంలో సీతారాముల కల్యాణంoooo ఘనంగా నిర్వహించారు. డీసీపీ (క్రైమ్) పల్లా వెంకటరత్నం దంపతులు సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



41వ వార్డు జ్ఞానాపురంలో..



బీచ్‌రోడ్డు రామాలయం కమిటీతో వాసుపల్లి



37వ వార్డులో అన్నదానం చేస్తున్న వాసుపల్లి



35వ వార్డు రామకృష్ణానగర్‌లో అన్నప్రసాదం వడ్డిస్తున్న వాసుపల్లి, కొల్లి సింహాచలం

వైఎస్సార్‌సీపీలోకి జనజాతర



వాసుపల్లికి మద్దతు తెలుపుతున్న గవర ప్రతినిధులు



పార్టీలో చేరిన 41వ వార్డు యువతతో వాసుపల్లి



వాసుపల్లికి మద్దతు తెలియజేస్తున్న ముస్లింలు



వాసుపల్లికి మద్దతు తెలియజేస్తున్న ముస్లిం యువత



వాసుపల్లికి మద్దతు తెలుపుతున్న మత్స్యకారులు

అల్లిపురం : జీవీఎంసీ 41వ వార్డు నుంచి యువత భారీగా వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆశీలమెట్ట కార్యాలయంలో జేసీఎస్ మండల అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ నేటి యువత భవిష్యత్తుకు జగనన్న బంగారు బాట వేస్తున్నారన్నారు. ఆయనపై నమ్మకంతో నేడు యువత భారీగా పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో సోమేష్, గిడుతూరి జాన్, శేఖర్, జయరాజు, పాత్రపల్లి సునీల్, మధు, అశోక్, ఆంథోనీ, మల్ల శ్రీను, రాము తదితరులు ఉన్నారు.

ముస్లింల మద్దతు..
నియోజకవర్గంలోని 37,38 వార్డులకు చెందిన ముస్లింలు మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముజీబ్‌ఖాన్ ఆధ్వర్యంలో చెంగలరావుపేట, జామియా మసీదుకు చెందిన మాజీ కార్యదర్శి ఇస్మాయిల్ బృందం వాసుపల్లి గెలవాలని దువా చేసి మద్దతు తెలిపారు.

మత్స్యకారుల మద్దతు..
30వ వార్డు అధ్యక్షుడు దశమంతుల మాణిక్యాలరావు సమక్షంలో మత్స్యకారులు పార్టీలో చేరారు.

38వ వార్డు ముస్లిం యువత మద్దతు..
మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముజీబ్‌ఖాన్ ఆధ్వర్యంలో దాదాబాయి సమక్షంలో ముస్లిం యువత పార్టీలో చేరారు. వారిని వాసుపల్లి పార్టీలోకి ఆహ్వానించారు.

గవర సంఘం ప్రతినిధుల మద్దతు..
33వ వార్డు నాయకులు మాదాబత్తుల రమేష్, బుద్ధ గోపి ఆధ్వర్యంలో 33వ వార్డు గౌరీవీధికి చెందిన 70 మంది వాసుపల్లికి మద్దతు తెలిపారు.

39వ వార్డు నుంచి..
జేసీఎస్ మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో మత్స్యకారుల వాడబలిజ అభివృద్ధి సేవా సంఘం సభ్యులు ఆధ్వర్యంలో వంద మంది పార్టీలో చేరారు.

మర్చంట్ టింబర్ ఓనర్స్ మద్దతు..
35వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో మర్చంట్ టింబర్స్ ఓనర్స్ అసోసియేషన్ వాసుపల్లికి మద్దతు తెలియజేసింది. వారు వాసుపల్లిని సత్కరించి తమ మద్దతు తెలిపారు.

32వ వార్డు యువత మద్దతు..
వార్డు నాయకుడు నీలాపు వాసు ఆధ్వర్యంలో జైలురోడ్డు, రైల్వే క్వార్టర్స్‌కు చెందిన యువత వాసుపల్లి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి వాసుపల్లి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



మత్స్యకారులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న వాసుపల్లి



వాసుపల్లితో మర్చంట్ అసోసియేషన్ సభ్యులు



వాసుపల్లితో 32వ వార్డు యువత

నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరణ



నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సీతారామ్మూర్తి

దాబాగార్డెన్స్ : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం నుంచి ఈ నెల 25 వరకు అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమవుతుందని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సీతారామ్మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సాక్షితో మాట్లాడుతూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని, ఒక అభ్యర్థి పదివేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మినహాయింపు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే ప్రతి ఒక్కరు నాలుగు సెట్లు వేసుకోవచ్చని, ప్రభుత్వ సెలవు రోజు నామేషన్లు స్వీకరించబడవని తెలిపారు. ఈ నెల 26న నామినేషన్ల పరిశీలన జరుగుతుందని పేర్కొన్నారు. నామినేషన్లు వేసినప్పుడు అభ్యర్థితో పాటు నలుగురుకి అనుమతి ఉంటుందని, మూడు వాహనాలకు మాత్రమే అనుమతి కల్పించినట్లు చెప్పారు. సమాచారం కోసం ఎన్నికల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. నియోజకవర్గంలో 235 పోలింగ్ కేంద్రాలున్నాయని, అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్టు చెప్పారు. మరిన్ని వివరాలకు ఎలక్షన్ సెల్ 0891-2567474 నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై కూడా ఈ నెంబరుకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇది 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు.

నియోజకవర్గంలో ఓటర్లు ఇలా..
దక్షిణ నియోజకవర్గంలో 2,12,783 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1,04,497 మంది పురుషులు, 1,08,254 మంది మహిళా ఓటర్లు, 32 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు.

మానవీయ విలువల మణిహారం రామాయణం



మాట్లాడుతున్న రచయిత సూర్యారావు

సీతంపేట: రామాయణం మానవీయ విలువలకు పట్టం కట్టిన మహాకావ్యమని రచయిత డాక్టర్ డి.వి. సూర్యారావు పేర్కొన్నారు. సహృదయ సాహితి ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్రనగర్ ప్రిజమ్ కళాశాలలో జరిగిన సాహిత్య కార్యక్రమంలో 'రామాయణం–సమాజం' అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఆదికవి వాల్మీకి కరుణార్ద్ర హృదయం నుంచి శోకం శ్లోకంగా వెలువడి తరతరాలకు ఆరాధ్యనీయమైన రామాయణ గ్రంథంగా ఉద్భవించిందన్నారు. రామాయణ కావ్యం కుటుంబ గాథ అని, అయోధ్యలో, కిష్కింధలో సోదర సంబంధాలు ఎలా ఉన్నాయో చిత్రించారన్నారు. ఆ కావ్యం ప్రదర్శించిన దాంపత్య జీవితం ఏ సమాజానికైనా ఆదర్శమని చెప్పారు. సత్యనిష్ఠ, ధర్మ దృష్టి, మహిళలపై గౌరవం, పాలకుడి రుజువర్తనం, క్షమా గుణం, సంయమనం, విలువలను రామాయణం ప్రబోధించిందని తెలిపారు. మితిమీరిన కామ ప్రవృత్తి ఎలా వినాసకరమో రామాయణం చెబుతుందన్నారు. శేఖరమంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ రామాయణం వేద స్వరూపమని, రాముడి గుణగణాలు ఆదర్శంగా ఆచరించదగినవని పేర్కొన్నారు. కార్యక్రమంలో కె.జి. వేణు, ఎస్.విజయ్‌కుమార్, కె.వి.ఎస్. మూర్తి పాల్గొన్నారు.

ఘనంగా ముత్యమాంబ తొలేళ్ల సంబరం



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

కంచరపాలెం: స్థానిక కంచరపాలెం పరిధి గవర కంచరపాలెం ముత్యమాంబ అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు గ్రామాభ్యుదయ సంఘం అధ్యక్ష-కార్యదర్శులు దాడి సూర్య అప్పారావు, మళ్ల శంకరరావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గురువారం తెల్లవారు జాము నుంచి అమ్మవారి ప్రత్యేక దర్శనాలతో ప్రధాన జాతర నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి నగర ప్రాంతాల మీదుగా అమ్మవారి ఉత్సవ ప్రతిమల ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. భక్తులు తలపై అమ్మవారి ప్రతిమలను జగదాంబ కూడలి, అల్లిపురం, జ్ఞానాపురం, రామ్మూర్తిపంతులుపేట ప్రాంతాల మీదుగా కంచరపాలెం పుట్టబంగారం అమ్మవారి మూలవిరాట్ వద్దకు చేర్చారు. ఉత్సవంలో పలువురు ప్రముఖులు అమ్మవారి ఘటాలను తలపై ఉంచి మొక్కులు తీర్చుకున్నారు. పాలకవర్గ సభ్యులు భీశెట్టి శ్రీనివాసరావు, పాలమరెశెట్టి ఉమా రమేష్, శరకం శ్రీనివాసరావు, దాడి వెంకటరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

విశేషంగా అప్పన్న నిత్యకల్యాణం



అప్పన్న కల్యాణ ఉత్సవమూర్తులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి బుధవారం నిత్య కల్యాణం విశేషంగా జరిగింది. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను కల్యాణ మండపంలోని వేదిక్పై అధిష్టంపజేశారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాల ఘట్టాలతో కల్యాణం నిర్వహించారు. ఉభయదాతలకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు.